ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -298 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 12 సెప్టెంబర్ 2025


# కలెక్టర్లే నా టీమ్..
# ప్రజలే ప్రథమం

## సీఎం అంటే కామన్ మ్యాన్ ... మీరూ అదే పాటించండి: సీఎం చంద్రబాబు

**ప్రభుత్వ విజయానికి మీరే కీలకం**

**కొత్తగా నియమితులైన జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం**

**ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాలని సూచన**



**అమరావతి,,సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :** రాష్ట్ర పరిపాలనలో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. జిల్లా స్థాయి అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించేలా కొత్త కలెక్టర్లకు నేడు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ విజయానికి కలెక్టర్లే కీలకమని, వారు

# ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ ముమ్మర దర్యాప్తు

## జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

**అమరావతి,,సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :** ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు ముమ్మ రంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్న ంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తు న్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 -స్నేహ హౌస్, బంజారాహిల్స్ - రోడ్ నెంబర్ - 2- సాగర్ సొసైటీ-, కాటేదాన్ - రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్ - విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - విశాఖ




పట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహి స్తున్నారు సిట్ అధికారులు . హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యా లయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు- చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ -టె-క్ మిగతాది 2లో...



# నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

**విమానాశ్రయంలో స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు**

**రెండురోజులుగా వారిని రప్పించే ఏర్పాట్లలో లోకేశ్**

**మంత్రుల పనితీరును అభినందించిన సిఎం**



**అమరావతి,,సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :** మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్ నుంచి విశాఖ చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 145 మంది ఖాట్మండ్ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది కాగా,మిగతాది 2లో...

# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం...

## తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో అరెస్టులు

**రసాయన ఆయుధాల తయారీలో నిపుణులైన ఐదుగురు అరెస్ట్**

**అరెస్టయిన వారిలో తెలంగాణ వ్యక్తి కూడా**

**పాకిస్థాన్ నుంచి హ్యాండ్లర్ల ఆదేశాలు**

**'ఖిలాఫత్' మోడల్‌తో యువతను ఆకర్షిస్తున్న ముఠా**



**అమరావతి,,సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :**

దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఐసిస్ ఉగ్రవాద సంస్థ పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. రసాయన ఆయుధాల తయారీలో నైపుణ్యం కలిగిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశాయి. మిగతా 2లో...

# కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

ప్రతిష్మాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక

**పర్యావరణ పరిరక్షణ కృషి చేశారంటూ పురస్కారం**

**అమెరికాలోని న్యూయార్క్‌లో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం**

2లో.




# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

**కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ,: **అమరావతి,,సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. మిగతా 2లో...




# కొత్త కలెక్టర్లు

**రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ**

**పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ నియామకం**

# భవిష్యత్ కు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులు

**రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి**

**కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం**

**శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్**



హైదరాబాద్:,,**సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :** ఎండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

**పదిమంది మావోల మృతి**

**ఖమ్మం,,సెప్టెంబర్ 11, ఆంధ్ర ప్రగతి :** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు-చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ-సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు-పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# జాతి ఏకత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహనీయులు.

### మోహన్ భగవత్ జీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:** నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ శ్రీ మోహన్ భగవత్ జీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభిరుచి మదు మాట్లాడుతా.. "వసుధైక కుటుంబకం" అనే మహత్తర మంత్రం ద్వారా ప్రేరణ పొందిన మహనీయుడు భగవత్ జీ. సామానత్వం, సోదరభావం, సమగ్ర భారత నిర్మాణం అనే లక్ష్యంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. భరత్ మాత సేవలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తూ, ప్రతి భారతీయుని లోపల దేశభక్తి జ్వాల రగిలించడానికి కృషి చేస్తున్నారు. అని కొనియాడారు.అలాగే ఆయన అన్నారు. భగవత్ జీ నాయకత్వంలో ఆత్మవిశ్వాసం, స్వదేశాభిమానం, సేవా భావం మరింత బలోపేతం అవుతున్నాయి. భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడిగా నిలుస్తూ, సమాజంలోని ప్రతి వర్గాన్ని ఒకే తాటిపై నడిపించే శక్తి ఆయనలో ఉంది అని అభిప్రాయపడ్డారు.జన్మదినం సందర్భంగా "భగవత్ జీకి ఆయురారోగ్యాలు కలగాలని, భరత్ మాత సేవలో మరింత శక్తి సంపన్నులై ఉండాలని" అభిరుచి మదు ఆకాంక్షించారు.

# నందమూరి నగర్ పార్క్ ను మంత్రి గారు దత్తత తీసుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:** నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ ను నంద్యాల జిల్లా మంత్రి అయిన పారుకు దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలియజేశారు.

నందమూరి నగర్ లోని రహదారులన్నీ వర్షపు నీటిలో బురదతో ఇబ్బందులకు గురి అవుతుంటే నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్సా సహాయ కార్యదర్శి ఓబులేసు నాయకులు జాన్ ఖలీల్ ఇక్బాల్ తదితరుల ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి నగర్ గతంలో టిడిపి ప్రభుత్వం 1983లో అధికారంలో ఉన్నప్పుడు నందమూరి నగర్ ఏర్పాటు అయింది. అప్పటినుండి ఇప్పటివరకు అభివృద్ధి శూన్యం ఎన్ని ప్రభుత్వాలు మారినా మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు వచ్చిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదు ఇప్పటికీ మారుమూల ప్రాంతం వలె మౌలిక వసతులకు నోచుకోలేదు. ముఖ్యంగా నందమూరి నగర్ లోని జండా మాన్ ఎదురుగా శివాలయం వెనుక భాగాన రెండు నిలువు రోడ్లు వేసినారు ఒకవైపు కాలువ వేసి మరో పక్క వదిలేసినారు. అలాగే 8 అడ్డరోడ్లు సిసి రోడ్లు లేక చిన్నపాటి వర్షానికి మోకాళ్ళ లోతు వర్షపు నీటిలో బురదలో విష పురుగులతో దోమలతో తేళ్లతో. డెంగ్యూ మలేరియా వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు .మున్సిపల్ అధికారులు వారితో అనేక రకాలుగా పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తారు కానీ వారికి మౌలిక వసతులు కల్పించారు. ఇప్పటికైనా మంత్రి ఫారుక్ మా బాధలు పట్టించుకోని మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు గాంధేయవాది వినోభా భావే సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 11:** సెప్టెంబర్ 11 న స్వాతంత్ర్య సమరయోధుడుగాంధేయవాది శ్రీ వినోభా భావే జయంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్వాతంత్ర్యసమరయోధుడు గాంధేయ వాది వినోభా భావే జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారుఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారుశ్రీ వినోభా భావే మహారాష్ట్రలోని గగోదే లో 1895 సెప్టెంబర్ 11న జన్మించాడు.ఈయన మహాత్మా గాంధీతో పాటు భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, బ్రిటీషు ప్రభుత్వానికి వ్యతిరేకముగా చేసిన పోరాటానికి గాను జైలు కెళ్ళాడు. 1958 లో "సామాజిక నాయకత్వం"పై భారతీయ రామన్ మెగ్సయ్సాయ్ పురస్కార స్వీకర్త వినోభా కావడం మనదేశానికి గర్వనీయం. ఈయన 1982 నవంబర్ 15 న స్వర్గస్తులైనారు. ఈయనకు 1983 లో భారతరత్న బిరుదుని ప్రభుత్వం ప్రకటించింది. మన మందరం స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడలలో నడుద్దామని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# టిటిడి సభ్యుడిగా టివిఎస్ మోటర్స్ అధినేత

### ● సుదర్శన్ వేణును నియమిస్తూ ఉత్తర్వులు

**అమరావతి,ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 11:-** ప్రముఖ వ్యాపారవేత్త టీవీఎస్ మోటార్స్ అధినేత సుదర్శన్ వేణును టీటీడీ బోర్డు కొత్త సభ్యుడిగా ప్రభుత్వం నియమించింది. ఈమేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో నియమితులైన ఓ సభ్యుడు బాధ్యతలు స్వీకరించకపోవడంతో ఖాళీగా ఉన్న స్థానాన్ని సుదర్శన్ వేణు నియామకంతో భర్తీ చేశారు. గతంలో 29 మందితో టీటీడీ పాలకమండలిని ఏర్పాటు చేసింది. అప్పట్లో పాలకమండలి సభ్యుడిగా ఎంపికైన జస్టిస్ హెచ్.ఎల్. దత్తు తన బాధ్యతలు స్వీకరించకపోవడంతో అప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగానే ఉంది. ఈ క్రమంలో ఖాళీగా ఉన్న సభ్యుడి స్థానాన్ని భర్తీ చేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. జస్టిస్ దత్తు స్థానంలో సుదర్శన్ వేణును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. టీటీడీ బోర్డు సభ్యుడిగా సుదర్శన్ వేణు నియామకంతో పాలకమండలి పూర్తి స్థాయిలో కొలువుదీరినట్లయ్యింది. త్వరలోనే సుదర్శన్ వేణు టీటీడీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు- తెలుస్తోంది.

# మంత్రి నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు.

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:** తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం అన్నారు. నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ బాధ్యతను మంత్రి నారా లోకేష్ కు అప్పగించడం జరిగిందన్నారు. వెంటనే నారా లోకేష్ అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన ఏ పి సచివాలయానికి చేరుకొని, రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు.నేపాల్ లోని బాధితులతో మాట్లాడి వారికి నారా లోకేష్ ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చూశారని, మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి నారా లోకేష్ చాటి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం అండ, సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి నారా లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారని ఆమె వివరించారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంసించారు.తెలుగువారికి అండగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందని ఆమె అన్నారు.

నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారని,

కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి మరువలేనిదన్నారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసీపీ అధినేత జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని, కనీసం మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శించారు.గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడంలో తండ్రి చూపిన ఆదర్శ బాటలో నారా లోకేష్ నడిచారని ఆమె పొగిడారు.

# ప్రథమ చికిత్స పేరుతో విచ్చలవిడిగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు..!

**ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన అవగాహన లేని చికిత్సలు. -అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా, సెప్టెంబరు 11:** చిన్న అనారోగ్య సమస్య ఎదురైన వెంటనే మధ్యతరగతి ప్రజలు ముందుగా నమ్మే వైద్యులు ఆర్ఎంపీలే. కుటుంబ సభ్యులకు జ్వరం, జలుబు, తలనొప్పి వంటి సమస్యలు వస్తే ముందుగా వారి దగ్గరికి వెళ్లి చికిత్స తీసుకుంటారు. అయితే ఈ గుడ్డి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, అర్హతలేని వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఘటనలు జిల్లాలో ఎక్కువవుతున్నాయి.

బండి ఆత్మకూరు మండలం సంత జుటూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి జ్వరంతో ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా, అధిక మోతాదులో స్టెరాయిడ్ ఇంజక్షన్ ఇచ్చారని, అది వికటించి వాంతులు, విరోచనాలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. బంధువులు వెంటనే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

"నాకు వచ్చిరాని వైద్యం చేసి నా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేశారు. అలాంటి ఆర్ఎంపీలపై కఠిన చర్యలు తీసుకోవాలని" బాధితుడు శ్రీనివాసులు కోరారు.

**ఎమ్మార్పీఎస్ డిమాండ్:**

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పూల వెంకట సుబ్బన్న మాట్లాడుతూ, గతంలో కూడా అర్హత లేకుండా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టిన ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోలేదని అన్నారు. "మితిమీరిన వైద్యం చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఆర్ఎంపీలపై వైద్య శాఖ కఠినంగా వ్యవహరించాలి" అని డిమాండ్ చేశారు.

స్టెరాయిడ్స్, యాంటీబయాటిక్స్ వినియోగంపై హెచ్చరిక: స్పెషలైజేషన్ చేసి సరైన అర్హతలు కలిగిన వైద్యులు మాత్రమే ఇవ్వాల్సిన స్టెరాయిడ్స్ వంటి మందులను, జిల్లాలోని అనేక ఆర్ఎంపీలు ఎటువంటి అవగాహన లేకుండా రోగులకు ఇస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో తీవ్రమైన దుష్పరిణామాలు కలగవచ్చని హెచ్చరిస్తున్నారు.

**విచ్చలవిడిగా పెరుగుతున్న క్లినిక్లు, అనుబంధ మెడికల్ షాపులు:**

నంద్యాల జిల్లాలో ఆర్ఎంపీల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పెరిగిపోతుండగా, కొందరు అర్హత లేని వైద్యులు ఇంజక్షన్ల నుండి చిన్నపాటి శస్త్ర చికిత్సల వరకు చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. వీటితో పాటు మెడికల్ షాపులు, ల్యాబ్లను నిర్వహిస్తూ కమిషన్ దందాలు నడుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కమిషన్ దందాలకు ఆసరాగా**

కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, పాథాలజీ ల్యాబ్లు ఆర్ఎంపీలతో కుమ్మక్కై, లేని వ్యాధులను చెప్పి పెద్దపాటి చికిత్సలకై రోగులను రెఫర్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో రోగిని రెఫర్ చేసినందుకు 40 శాతం నుండి 60 శాతం వరకు కమిషన్ ఇస్తున్నట్లు సమాచారం.

**తనిఖీలు శూన్యం**

మెడికల్ అండ్ హెల్త్ అధికారుల తనిఖీలు అత్యంత అరుదుగా జరుగుతుండగా, ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. రోజువారీగా విచ్చలవిడిగా వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై సమగ్రంగా తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు అవసరం:**

అర్హతలకు మించి యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వంటి మందులను ఇచ్చి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే ఆర్ఎంపీలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు, నిపుణులు, సామాజిక సంస్థలు కోరుతున్నారు.

# జనసేన బీమా... కార్యకర్తలకు ధీమా...!

**క్రియాశీల కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ. -ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 5 లక్షల చెక్కులు పంపిణీ.**

**పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు.- ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య.**





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ సెప్టెంబర్ 11:** జనసేనా పార్టీ కోసం పనిచేసే జనసేన క్రియాశీల కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య పేర్కొన్నారు. గురువారం ఆళ్లగడ్డ మండలం , బాచాపురం గ్రామం ఆకుల పెద్ద శ్రీనివాసులు కుటుంబానికీ మరియు సిరివెళ్ల మండలం, గుంప్రమానిదీన్నే గ్రామం ముక్కమల్ల గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ గారికి, కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు గారికి మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ ఐ.టి కోఆర్డినేటర్ జమ్మలదీన్నే మామిళ్ల సుధాకర్ కి, వాలంటరీలకు బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున, రెండు కుటుంబాలకు10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కుల రూపంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన క్రియాశీల కార్యకర్తలకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు, కార్యకర్తల మృతి బాధాకరమన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. జనసేన పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీ అధినేత, డిప్యూటీ సి.యం పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలకు జనసేన క్రియాశీల సభ్యత్వం ద్వారా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారన్నారు, కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, బాధిత కుటుంబ సభ్యులు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, బావికాడి గురప్ప, చైతన్య, వెంకటరాముడు, గోవిందు, సురేష్, నరేంద్ర గౌడ్ ,చిన్న పెద్దయ్య శ్రీనివాసులు, రామస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నంద్యాల సమగ్ర అభివృద్ధి సాధ్యం.

## న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో రూ.1.40 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసిన రెండు వరుసల సీసీ రోడ్డును రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, నంద్యాల శాసనసభ్యులు ఫరూక్ ఘనంగా ప్రారంభించారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి పద్మావతి నగర్ రోడ్డును ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ కేవలం ఒక సంవత్సరం లోపలే పద్మావతి నగర్ రోడ్డు నిర్మాణాన్ని రూ.1.40 కోట్ల రుపాయల నిధులతో పూర్తి చేయగలిగామని తెలిపారు. గతంలో చిన్న వర్షానికే మురికినీరు చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగేవి, ఈ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్య శాశ్వతంగా పరిష్కరించబడిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రూ.40 లక్షల నిధులతో డివైడర్ మరియు సుందరీకరణ పనులు చేపడతామన్నారు. అదేవిధంగా సంజీవ్ నగర్ గేట్ నుండి ఆత్మకూరు బస్టాండ్ వరకు కొత్త సీసీ రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు. నంద్యాలలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు త్రాగునీటి కష్టాలు తలెత్తకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్-2 నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు అందజేశామని, ఆ ప్రాజెక్టు మంజూరైతే నంద్యాల ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. నంద్యాలలో ప్రతి వార్డులో రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం జరుగుతోందని, పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. అనంతరం పద్మావతి నగర్ రోడ్డు నిర్మాణాన్ని అతి తక్కువ సమయంలో పూర్తి చేసిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దూదేకుల జైనాబీ, శ్రీదేవి, టీడీపీ నాయకులు ఎన్ ఎండి ఫయాజ్, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్,నరహరి



విశ్వనాథ్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ మధు సాయి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ జయన్న, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సుదీర్ఘ పోరాట ఫలితంగా కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల.

### రైలు నిలుపుదల పట్ల సీపీఐ నాయకుల హర్ష వ్యక్తం. - బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని ఎక్స్‌ప్రెస్ ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలి.

### రైలు నిలుపుదలకు ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు.

### ఉద్యమానికి మద్దతు తెలిపిన నాయకులకు కృతజ్ఞతలు. -భారత కమ్యూనిస్టు పార్టీ.




**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల సెప్టెంబర్ 11:**
బేతంచెర్ల పట్టణం మీదుగా వెళ్లే కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలును (17211/17212) నిలుపుదల చేయటం పట్ల సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఎస్టియు జిల్లా కార్యదర్శి అజాం బేగ్, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బేతంచెర్ల రైల్వే స్టేషన్ నందు స్టేషన్ మాస్టర్, రైల్వే లోకో పైలట్లకు, శుభాకాంక్షలు తెలిపి సీపీఐ, ఎస్టియు, ప్రజా సంఘాల నాయకులు స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు ముందు చూపుతో బేతంచర్ల పట్టణంలో రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేసి బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపారని ఆయితే కరోనా తరువాత ఏ ఒక్క ఎక్స్ ప్రెస్ రైలు ఆగకపోవడంతో బేతంచెర్ల ప్రజలు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు, పూలు, పండ్లు, కూరగాయలు, టీ, సమోసా, అమ్ముకునేవారు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం నిర్వహించడం, స్థానిక పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, స్థానిక శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవ ద్వారా బేతంచర్ల పట్టణంలో కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలును నిలుపుదల చేశారని పోరాటానికి మద్దతుగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, జెడ్ ఆర్ యు సి సి మెంబర్లు అయినటువంటి వెంకట రంగయ్య, నాగేశ్వరావుకి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐటియుసి, ఎస్టియు ఉపాధ్యాయ సంఘం, విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, రైతు, ప్రజా సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బేతంచెర్ల మీదుగా వెళ్లే అమరావతి(17225/17226), పెద్ద అమరావతి(18047/18048), ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (18463/18464) రైళ్లను కూడా ఆపేందుకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని అందుకు ప్రజలు ప్రయాణికులు స్థానిక ప్రజాప్రతినిధులు అందరూ తమ మద్దతు ప్రకటించి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు తక్షణమే నంద్యాల పార్లమెంటు సభ్యులు, డోన్ శాసనసభ్యులు స్పందించి కరోనా కారణంగా బేతంచర్లలో రద్దు చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్ళను అన్నింటిని తక్షణమే యధావిధిగా గతంలో మాదిరిగా నిలుపుదల చేసే విధంగా రైల్వే ఉన్నతాధికారులపై ఒత్తిడి తెచ్చి అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలని కోరారు, బేతంచర్ల రైల్వే స్టేషన్లో మౌలిక వసతులు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలి, రెండో ప్లాట్ ఫామ్ లో కుర్చీలు, షెడ్డు నిర్మాణం తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్ డి.దస్తగిరి పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఎస్టియు మండల నాయకులు కృష్ణారెడ్డి, మల్లేశ్వరుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్, మధు, సిపిఐ నాయకులు కార్యకర్తలు రామతిమ్మయ్య, శ్రీకర్, మధు, బాలు, రవి, గోపి, టైలర్ బాలు, జొల్లు మధు, సతీష్, పరమేష్, విజయ్, ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రసన్నకుమార్, మదన్, మనోహర్, గణేష్, మధు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో..34 వార్డు.

### -చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తున్న రోడ్లు - ఆ వార్డ్ అంటే అధికారులు,కౌన్సిల్ కు వివక్ష.

### -ఒక్కపైసా అభివృద్ధి నిధులు రాని ఏకైక వార్డ్. - కౌన్సిలర్ గా ఎన్నికై ప్రశ్నిస్తే అభివృద్ధి సున్నా

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 11:**
దేశంలో ఎక్కడైనా ప్రశ్నించే వారికి న్యాయం జరగదని నంద్యాలలో నిజం అవుతుంది.ప్రజలు ఎన్నుకొని కౌన్సిలర్ గా ఎన్నికై,ప్రజా సమస్యలపై పోరాటం చేయడం తప్పా.అభివృద్ధికి నిధులు ఇవ్వండి బాబోయ్ అని ఏళ్ల తరబడి గొంతు చించుకున్నా ఒక్కరూపాయి నిధులు ఇచ్చిన పాపాన పోవడం లేదు.ప్రశ్నించినందుకు ఆ వార్డ్ ప్రజలు చేసుకున్న పాపం.వార్డులో కాల్వల్లో పూడికలు తీయకపోవడంతో రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుంది.అన్ని ప్రాంతాల్లో వర్షాకాలం ముందు పూడికలు తొలగిస్తారు కానీ ఈ ప్రాంతంలో పూడికలు తీయరు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.చిన్న పరి వర్షం వస్తే చాలు మీ ఇంట్లో పడవలు ఉంటే 34 వార్డుకు వెళ్ళి విహరిద్దం అని అవహేళనంగా మాట్లాడటం విశేషం.34 వార్డ్ కౌన్సిలర్ గా



మహబూబ్ వలి ఎన్నికయ్యారు.అప్పట్లో వైసిపి ప్రభుత్వం ఉన్నా సమస్యలపై ప్రశ్నించేవారు.వార్డు అన్ని సమానం అని చెపితే కానీ సమన్యాయం జరగడం లేదు.ప్రతి కౌన్సిల్లో ప్రశ్నిస్తుండడంతో ఒక్క పైసా నిధులు మంజూరుకు వార్డ్ గా చరిత్ర సృష్టించింది.వైసిపి ప్రభుత్వంలో అయినా,కూటమి ప్రభుత్వంలో అయినా ఆ వార్డ్ ప్రజలు అభివృద్ధికి నోచుకోవడం లేదు.కూటమి ప్రభుత్వం ఉన్నా కౌన్సిల్



వైసిపి సబ్యులు అధికం కావడంతో వారు చెప్పిందే వేదంగా నడుస్తోంది.తాజాగా ఈ రోజు కురుస్తున్న వర్షానికి ఆ ప్రాంతంలో పోవాలంటే నిజంగా పడవలు కావాల్సిందే.అధికారులు ,నేతలు అక్కడికి వెళ్లడానికి ఆ వార్డ్ కౌన్సిలర్ ఆ నాయకుడి వర్గం కాకపోవడంతో కూటమిలో సైతం అభివృద్ధికి నోచుకోదు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుత పరిస్థితి మీరే చూడండి.

# బేడ బుడజ జంగం కులంను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చేందుకు మంత్రికి వినతిపత్రం.

### మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించిన నంద్యాల జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘ నేతలు.

### సానుకూలంగా స్పందించి, సహకరిస్తానని మంత్రి హామీ.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 11:**
ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తున్న బేడ బుడగ జంగం కులమును తిరిగి షెడ్యూల్డ్ కులాల జాబితా చేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తానని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. నేడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో నంద్యాల జిల్లా బేడ - బుడగ జంగం సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, తమ సమస్యపై వినతిపత్రం అందించడం జరిగింది. గతంలో బేడ బుడగ జంగం కులం షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉన్నప్పటికీ, ఆ తర్వాత కాలంలో తొలగించిన నేపథ్యంలో వాటిని పునరుద్ధరించవలసినదిగా గతంలో 2014 %-% 19 మధ్య టీడీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంకు నివేదిక పంపడం జరిగినది. నాటి నుంచి ఈ సమస్యకు పరిష్కారం లభించికపోవడంతో, తాజాగా కూటమి ప్రభుత్వం గతేడాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కేబినెట్, అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపగా, గత 5 నెలలుగా ఈ ఫైల్ రిజిస్ట్రర్ జనరల్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వద్ద పెండింగ్ లో ఉందని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రికి తెలిపారు. గత 5 నెలల నుంచి పెండింగ్ లో ఉన్న తమ ఫైల్ ను ముందుకు కదిలి, తమకు న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని వారు మంత్రిని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి వారి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బీసీజేఆర్ సంక్షేమ ట్రస్ట్ తరపున గడ్డం నాగమణికి రూ. 50 వేలు ఆర్థిక సాయం :మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 11:**బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మిక బీమా పథకం కింద బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో గడ్డం నాగమణికి రూ. 50,000/- ఆర్థిక సాయాన్ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతులు మీదుగా నేడు అందజేయడం జరిగింది. కోవెలకుంట్లకు చెందిన గడ్డం వీరేంద్ర గత నెలలో భీమునిపాడు వద్ద యాక్సిడెంట్ కు గురై మరణించడం జరిగింది. ఈ నేపథ్యంలో గడ్డం వీరేంద్ర భార్య అయిన నాగమణికి నేడు రూ. 50,000 వేలు సాయం అందించి, కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా నిలవడం జరుగుతోంది. బీసీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్మిక బీమా పథకంలో నమోదు చేసుకున్న వారు ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం, ఏదైనా యాక్సిడెంట్ జరిగితే తక్షణ వైద్య సాయం కోసం దాదాపు రూ. 20 వేలు వరకు సాయం అందించడం ద్వారా బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని కార్మిక బీమాతో బనగానపల్లె నియోజకవర్గ ప్రజల జీవితాల్లో ధీమా కల్పించడం జరుగుతోంది. నిస్వార్థంగా, సేవా దృక్పథంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు కష్టాల్లో అండగా నిలవడంతో పాటు, ఆపత్కాలంలో ఆదుకుంటున్న తీరుపై బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# ఆర్ఎంపీ నిర్వాకమే కారణమా..?

**తురకపాలెం మరణాల కేసులో కీలక మలుపు..!**
**గుంటూరు జిల్లా తురకపాలెం వరుస మరణాలపై వీడని మిస్టరీ.**
**స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యంపైనే ప్రధానంగా అనుమానాలు,**
**కలుషిత సెలైన్, శక్తిమంతమైన మందులే కారణమని భావిస్తున్న అధికారులు,**
**ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసి, వైద్యుడిని అదుపులోకి తీసుకుని విచారణ,**
**పరిస్థితిని సమీక్షించేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ దర్యాప్తు బృందం**






**ఆంధ్ర ప్రగతి గుంటూరు సెప్టెంబర్ 11:**

గుంటూరు జిల్లా తురకపాలెంలో తీవ్ర కలకలం రేపిన వరుస మరణాల కేసులో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ విషాద ఘటనలకు స్థానిక ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బలంగా అనుమానిస్తున్నారు. కలుషితమైన సెలైన్ వాడకం వల్లే ఇన్ఫెక్షన్లు ప్రాణాంతకంగా మారి ఉంటాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.గ్రామంలో జ్వరంతో బాధపడిన వారంతా మొదట ఈ ఆర్ఎంపీ వద్దకే వెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. వారికి కలుషితమైన సెలైన్లతో పాటు, మోతాదుకు మించి శక్తివంతమైన యాంటీబయాటిక్స్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ఆర్ఎంపీ దగ్గర చికిత్స తీసుకున్న తర్వాతే బాధితుల ఆరోగ్యం మరింత విషమించిందని, ఆ తర్వాతే వారిని ఆస్పత్రులకు తరలించారని కుటుంబ సభ్యులు దర్యాప్తు బృందాలకు వివరించారు. ఈ సమాచారంతో రంగంలోకి దిగిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి, బుధవారం ఆర్ఎంపీ క్లినిక్‌పై ఆకస్మిక తనిఖీలు చేశారు.తనిఖీల్లో పలు శక్తివంతమైన యాంటీబయాటిక్ మందులను స్వాధీనం చేసుకుని, క్లినిక్‌ను సీజ్ చేశారు. అనంతరం ఆర్ఎంపీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని ఆమె తెలిపారు. పరిధి మీరి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.తురకపాలెం మరణాల వెనుక 'మెలియోయిడోసిస్' అనే అరుదైన ఇన్ఫెక్షన్ ఉండొచ్చని వైద్య నిపుణులు భావిస్తున్నారు. గతంలో 2023 మే నెలలో చెన్నైలోని ఓ దంత వైద్యుడి క్లినిక్‌లో ఇలాంటి ఘటనే జరిగిందని, కలుషిత ద్రావణాల వల్ల ఎనిమిది మంది 'న్యూరో మెలియోయిడోసిస్' అనే బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో మరణించారని వెల్లూరు సీఎంసీ నిపుణులు నిర్ధారించిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తురకపాలెంలోనూ కలుషిత సెలైన్ వాడకంపై అనుమానాలు బలపడుతున్నాయి.

ప్రస్తుతం గ్రామంలో వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) బృందం మంగళవారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించింది. ఈ బృందంలో డాక్టర్ హేమలతతో పాటు రాష్ట్ర ఆరోగ్యశాఖ జేడీ డాక్టర్ మల్లీశ్వరి, ఇతర అధికారులు ఉన్నారు. గుంటూరు జీజీహెచ్‌తో పాటు, తొలుత ఈ ఇన్ఫెక్షన్‌ను గుర్తించిన ప్రైవేటు వైద్యుడు కల్యాణ్ చక్రవర్తిని కలిసి బృందం వివరాలు సేకరించింది.

# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు ?

**సెప్టెంబర్ 11ఆంధ్ర ప్రగతి**
రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో




ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నానివంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు

బెంగలూరు, **సెప్టెంబర్ 11ఆంధ్ర ప్రగతి**
ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు– తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం



కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు–, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు– కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

### మద్యనిషేధం పేరుతో 30వేల మహిళల తాళ్లు తెంచారు

### కాకాణి అక్రమాలు, భూ దందాలు బయట పెడతా

### విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి హెచ్చరిక

నెల్లూరు, **సెప్టెంబర్ 11 ఆంధ్ర ప్రగతి**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు– దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల



నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు–న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ– ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు కాకాణివి అన్ని నిరాధార ఆరోపణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పించుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీలు చేసిన దాంట్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. 204 రోజులు తప్పించుకొని తిరిగి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా చేశాడు. కాకణికి దోపిడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, బెజవాడ లాంటి వాళ్లు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని జిల్లాలో చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కాకాణి బెదిరిస్తున్నాడు.. మేము భయపడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదని.. ఆయన బెయిలును రద్దు చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# యూరియా అంశంలో వైసీపీ కుటిల రాజకీయం..!

**మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత.**

**యూరియా కేటాయింపులు, సరఫరాను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి.**

**వైసీపీ అనవసర రాద్ధాంతం రైతుల్లో యూరియాపై ఆందోళన.**

**వైసీపీ దుష్ప్రచారంతో యూరియా కృత్రిమ కొరత.**

**వాస్తవాలు దాచిపెట్టి రాజకీయా డ్రామా ఆడుతున్న వైసీపీ.**

**గతేడాది కంటే అదనంగా ఈ ఏడాది 1.04 మెట్రిక్ టన్నుల వినియోగం.**

**ధర తక్కువ కావడం కూడా యూరియా డిమాండ్ కొరతకు ఒక కారణం.**

**సీమకు సాగునీటితో పెరిగిన సాగుబడి.. ఎరువులకు పెరిగిన డిమాండ్.**

**వచ్చే రబీ సీజన్ దృష్టిలో పెట్టుకుని యూరియా సరఫరాకు ప్రణాళికలు.**

**యువ తరానికి లోకేష్ చొరవ ఆదర్శప్రాయం.**

**నేపాల్ లో సంక్షోభంలో చిక్కుకున్న తెలుగువారి లోకేష్ బాసట.**

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె సెప్టెంబర్ 11:**
కూటమి ప్రభుత్వం రైతు అనుకూల, రైతు సంక్షేమ ప్రభుత్వం.. రైతుల అభ్యున్నతే అజెండాగా మా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నప్పటికీ, ప్రతీ అంశాన్ని రాజకీయం చేసి, ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకుని, కుటిల వైసీపీ పనిచేస్తోందని మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. నాడు 5 ఏళ్లు అధికారంలో ఉండగా, తాడేపల్లి ప్యాలెస్ దాటిరాని, పరదాల చాటున దాక్కున్న జగన్ మోహన్ రెడ్డి నేడు రైతుల కష్టాలు అంటూ సరికొత్త డ్రామాకు తెరతీస్తున్నారు. అధికారంలో ఉండగా కనీసం రైతులకు సాగు నీరందించే పంట కాలువల్లో పూడికలు తీయని వైసీపీ నేడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంది.

**యూరియా అంశంలో వైసీపీ కుటిల రాజకీయం**

రాష్ట్రంలో ఎరువుల సరఫరా అంశంలో తొలుత కొన్ని చోట్ల సమస్యలు తలెత్తిన మాట వాస్తవం.. అదే సమయంలో తక్షణమే ప్రభుత్వం స్పందించి, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తూ వచ్చింది. ముఖ్యంగా యూరియా కేటాయింపులు, సరఫరాపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారంటే కూటమి ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.. అయితే వైసీపీ నేతలు మాత్రం క్షేత్రస్థాయిలో యూరియా కొరత అంశాన్ని భూతద్దంలో చూపడంతో, రైతుల్లో ఒకింత ఆందోళనకు కారణమైంది.. దీంతో కొంత మంది రైతులు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేయడం కూడా కృత్రిమ కొరతకు దారితీసింది. ప్రభుత్వం తొలి రోజు నుంచి యూరియా సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది. కానీ ఈ అంశాన్ని తమ రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడమే లక్ష్యంగా తన కరపత్రిక, వైసీపీ సోషల్ మీడియాలో ఆ పార్టీ నేతలు దుష్ప్రచారం చేశారు.

**గతేడాది కంటే అదనంగా ఈ ఏడాది 1.04 మెట్రిక్ టన్నుల వినియోగం**

రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ కే 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం కేటాయించింది. అయితే రాష్ట్రంలో రైతులు సీజన్ మొదలయ్యే నాటికే ఎక్కువ మొత్తంలో యూరియా కొనుగోలు చేశారు. మొత్తంగా ఇప్పటి వరకూ రాష్ట్రంలోని రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించారు. గత ఏడాది సెప్టెంబర్ 10 వ తేదీ నాటికి రాష్ట్రంలో 5.06 లక్షల టన్నుల యూరియాను కొనుగోలు చేయగా ...ఈ ఏడాది ఇప్పటి వరకు 6.11 లక్షలు టన్నుల యూరియా కొనుగోలు చేశారు. అంటే అదనంగా 1.04 లక్షల టన్నుల యూరియా ఎక్కువ రైతులు కొనుగోలు చేశారు.. ఒక్క యూరియానే కాదు, డిఎపి వంటి ఇతర ఎరువులు కూడా గత ఏడాది కంటే 20 శాతం



అధికంగా రైతులు కొనుగోలు చేసిన విషయం ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 80,503 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి. మరో 10 రోజుల్లో మరో 30 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి రాబోతుంది. ఇవే కాకుండా దేశీయంగా ఉత్పత్తి అయ్యే యూరియాలో మరో 80 వేల టన్నుల మన రాష్ట్రానికి కేటాయించడం జరిగింది.. అందులో ఇప్పటి వరకు 12 వేల టన్నులు మాత్రమే వచ్చింది... రాబోయే రోజుల్లో మిగిలిన మొత్తం కూడా రానుంది.

**ధర తక్కువ కావడం కూడా యూరియా డిమాండ్ %-% కొరతకు ఒక కారణం**

కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడటం ద్వారా కాకినాడ పోర్టుకు వచ్చే ఎరువుల్లో 7 రాక్ లు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించింది.. అలాగే వైజాగ్, న్యూ మంగులూరు, రాయఘడ్ పోర్టుల నుంచి కూడా మనకు యూరియా అదనంగా మనకు 50 వేల టన్నులు యూరియా అందుబాటులోకి వస్తుంది. వాస్తవంగా చూస్తే ధర తక్కువ కావడంతో రైతులు ఇతర ఎరువుల కంటే యూరియానే ఎక్కువ వాడుతారు. 45 కేజీల యూరియా బస్తాకు కేంద్రం రూ. 1900 సబ్సిడీగా ఇవ్వడంతో రూ. 250 కి రైతులకు వస్తోంది.. ఇదే సమయంలో డీఏపీ ధర రూ. 1350 పెట్టి కొనుగోలు చేయాల్సి రావడం, ఇతర కాంప్లెక్స్ ఎరువుల ధరలు యూరియాతో పోలిస్తే చాలా అధికంగా ఉండటం కూడా యూరియా డిమాండ్ %-% కొరతకు మరో కారణం..

**సీమకు సాగునీటితో పెరిగిన సాగుబడి..**

గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా సాగునీటి ప్రణాళికలతో ముందుకు సాగుతోంది.. అదే సమయంలో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో, ఖరీఫ్ లో రాయలసీమలో మెజార్టీ ప్రాజెక్టులకు సాగునీటిని విజయవంతంగా అందించడం జరిగింది.. దీంతో కృష్ణా, గోదావరి డెల్టాలతో పాటు రాష్ట్రంలోని నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు తదితర ప్రాంతాల్లో 1.6 లక్షల ఎకరాల అదనంగా సాగైంది. నీటి నిర్వహణతో సాగు విస్తీర్ణం పెరిగి యూరియా వినియోగం గతంలో కంటే పెరిగింది.

**వాస్తవాలు దాచిపెట్టి రాజకీయా డ్రామా ఆడుతున్న వైసీపీ**

అధికారం కోల్పోయిన నాటి నుంచి వైసీపీ వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టే విధంగా ఏదో ఒక రాజకీయ డ్రామా ఆడుతూనే ఉంది...తాజాగా కర్నూలు జిల్లా కోడుమూరులో ఉల్లిరైతుల ఆత్మహత్యాయత్నం అంటూ అభాసుపాలైన సంగతి ప్రజల అందరికీ తెలిసిందే.. తమ కుట్ర రాజకీయాల్లో అన్నదాతలను పావులుగా ఉపయోగించుకునే వైసీపీ రైతుల సంక్షేమం గురించి మాట్లాడటం అత్యంత దురదృష్టకరం..

**వచ్చే రబీ సీజన్ దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు**

అదే సమయంలో ప్రస్తుతం తలెత్తిన యూరియా కొరత అంశంను దృష్టిలో పెట్టుకుని, రాబోయే రబీ సీజన్ ఎటువంటి సమస్యలకు ఆస్కారం లేకుండా ఇప్పటి నుంచే ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.. రబీ సీజన్ కోసం కూడా 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కూడా సిద్ధం చేసుకుంటున్నాం.
రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం అలాగే కాఫీ రైతులు కొత్త తెగులు వల్ల సమస్య వస్తే తక్షణం స్పందించి ఆ పంటను తొలగించి రైతులకు పరిహారం ఇస్తున్నాం. నాడు వైసీపీ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో అక్రమ గంజాయి సాగును ప్రోత్సహిస్తే, కూటమి ప్రభుత్వం గిరిజన కాఫీకి అంతర్జాతీయ బ్రాండ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేసింది.. మార్కెట్ ఒడిదుడుకుల వల్ల మామిడి, పొగాకు, మిర్చి, కోకో రైతులకు ఇబ్బందులు వస్తే తక్షణం కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించింది.. హెచ్డీ బర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు రూ.200 కోట్లు విడుదల చేశాం. మామిడి రైతులకు రూ.260 కోట్లు ఇచ్చి మేం ఆదుకుంటే.. అన్నదాతలు కష్టపడి పండించిన మామిడి పంటను వైసీపీ నేతలు రోడ్డుపై వేసి తొక్కించారు. కోకో రైతులకు ఇబ్బందులొస్తే తక్షణం రూ.20 కోట్లు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం...జగన్ పాలనలో అసలు ధరల స్థిరీకరణ కింద ఒక్క పైసా పంటలకు ఇచ్చి ఆదుకున్న పాపాన పోలేదు.. అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతలో రూ. 3200 కోట్లు ఇచ్చాం.... ఇలా అన్ని విధాలుగా రైతుల అనుకూల ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

**యువ తరానికి లోకేష్ చొరవ ఆదర్శప్రాయం..**

నేపాల్ లో నెలకొన్న తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర ప్రజలు చిక్కుకుపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి అక్కడున్న బాధితులకు ఫోన్ ద్వారా ధైర్యం కల్పించడంతో పాటు, వారిని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తోంది. ముఖ్యంగా నేపాల్ లో ప్రజలకు బాసటగా నిలిచేందుకు మా సహచర మంత్రి, యువనేత లోకేష్ చూపిన చొరవ, ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తోంది. సంక్షోభాల్లో ఉన్నప్పుడే మనలోని అసలుసిసలైన రాజకీయ నాయకుడు బయటకు వస్తారని నేడు లోకేష్ మరోసారి నిరూపించారు.. నిన్న సూపర్ సిక్స్ %-% సూపర్ సక్సస్ పేరిట అనంతలో కూటమి శ్రేణులు భారీ ఎత్తున సభను నిర్వహిస్తే ఆ కార్యక్రమానికి లోకేష్ తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి కోసం ఆఖరి నిమిషంలో ఆ పర్యటనను రద్దు చేసుకున్నారు మంత్రి లోకేష్..

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# యూఏఈపై భారత్ భారీ విజయం



ఆసియా కప్ ను తనదైన స్టైల్లో ఇండియా ప్రారంభించింది. డిఫెండింగ్ చాంపియన్ హెూదాలో బరిలోకి దిగిన భారత్.. బుధవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో పసికూన, ఆతిథ్య యూఏఈపై 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి బెంబేలెత్తిపోయింది. కేవలం 13.1 ఓవర్లలోనే 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలీషన్ షరాఫు (17 బంతుల్లో 22, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కరర్ గా నిలిచాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ((4/7) బంతితో మాయ చేసి అద్భుతం చేశాడు. అనంతరం ఛేజింగ్ ను కేవలం 4.3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి కంప్లీట్ చేసిన భారత్, 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ వికెట్ ను జునైద్ సిద్దిఖీ తీశాడు. ఈ ఫలితంలో టోర్నీలో ఇండియా బోణీ కొట్టడంతోపాటు గ్రూప్-ఏలో తొలి విజయాన్ని సాధించింది. తర్వాత మ్యాచ్ లో భాగంగా ఈనెల చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో ఆదివారం (14న) తలపడనుంది. చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన భారత్ కు ఓపెనర్లు అభిషేక్ శర్మ , శుభమాన్ గిల్ (20 నాటౌట్) తుఫాన్ అరంభం అందించారు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ గా మలిచిన అభిషేక్ తన ఉద్దేశాన్ని చాటాడు. ఈ మ్యాచ్ ద్వారా పొట్టి ఫార్మాట్ లో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన గిల్ కూడా చెలరేగాడు. వీరిద్దరూ విధ్వంస సృష్టించడంతో యూఏఈ బౌలర్లకు ఏం చేయాలో అర్థం కాలేదు. తొలి ఓవర్లోనే మరో బౌండరీని అభిషేక్ బాదడంలో పది పరుగులు వచ్చాయి. తర్వాత ఓవర్లో గిల్ కూడా ఒక ఫోర్, సిక్సర్ కొట్టి జోరును ప్రదర్శించాడు. అలా వీరిద్దరూ పరుగులు వేట సాగించడంతో పరుగులు చకాచకా వచ్చాయి. మూడో ఓవర్లలో అభిషేక్ మరోసారి ఒక ఫోర్, సిక్సర్ కొట్టడంలో టార్గెట్ కరుగుతూ వచ్చింది. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో అభిషేక్ ఔటవడంతో తొలి వికెట్ కు నమోదైన 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది... ఆ తర్వాత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (7 నాటౌట్) తో కలిసి గిల్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. నిజానికి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈకి శుభారంభమే దక్కింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ ముహమ్మద్ వసీమ్ (19) తో కలిసి ఆలీషన్ తొలి వికెట్ కు 26 పరుగులు జోడించి, మంచి స్టార్ట్ ను అందించాడు. అయితే అలీ షన్ ఔటయ్యాక యూఏఈ కుదుపునకు లోనైంది. ఓ ఎండ్ లో వసీమ్ నిలబడినా, వచ్చిన ప్లేయర్ల వచ్చినట్లు వెనుదిరిగారు. ముఖ్యంగా ఒకానొక దశలో 46/2 తో మంచి స్థితిలో నిలిచిన యూఏఈ ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలింది. కేవలం 11 పరుగుల తేడాతో మిగతా 8 వికెట్లను చేజార్చుకుంది. ముఖ్యంగా కుల్దీప్ స్పిన్ మంత్రానికి ఆతిథ్య జట్టు వద్ద సమాధానం లేకుండాపోయింది. మరో ఎండ్ లో శివమ్ దూబే కూడా మూడు వికెట్లతో రాణించాడు. స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తికి తలో వికెట్ దక్కింది. ఈ ఫార్మాట్ లో భారత్ పై ఒక ప్రత్యర్థి నమోదు చేసిన అత్యల్ప స్కోరు ఇదే కావడం విశేషం.

# సూర్యకుమార్ యాదవ్‌పై నెటిజన్లు ప్రశంసలు

ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిర్ణయాలు, ఆటతీరుపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శభాష్ సూరీడు%ో% మాట నిలబెట్టుకున్నావ్ అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కొడియాడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే గత ఏడాది టీమిండియా తరఫున అద్భుత ప్రదర్శన చేసినా, శుభ్‌మన్ గిల్ తిరిగి వైస్ కెప్టెన్‌గా జట్టులో చేరడంతో సంజూ స్థానంపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ, పది ఇన్నింగ్స్‌లలో మూడు శతకాలతో తన సత్తా చాటాడు. కానీ గిల్ రాకతో సంజూ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కుతుందా లేదా అన్న ప్రశ్న అభిమానులను కలవరపెట్టింది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే లాంటి సీనియర్ ఆటగాళ్లు ఉండగా, ఫినిషర్‌గా జితేష్ శర్మకు మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావించారు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించడం అతనికి అదనపు బలం ఇచ్చింది. దీంతో సంజూ మరోసారి బెంచ్‌కే పరిమితమవుతాడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి.అయితే మీడియా అడిగిన ప్రశ్నకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. సంజూ శాంసన్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతనికి తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. అలాగే తుది జట్టు ఎంపికలో న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని హింట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే, యూఏఈతో తొలి మ్యాచ్‌లో సంజూని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ద్వారా సూర్య తన మాట నిలబెట్టుకున్నాడు.దీంతో నెటిజన్లు సూర్యను సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. కెప్టెన్ కూల్, సంజూపై నమ్మకం చూపిన నిజమైన నాయకుడు అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొందరు అభిమానులు, శుభ్‌మన్ గిల్ కోసం సంజూకు అన్యాయం చేయకూడదని సూచిస్తున్నారు. సంజూను ఓపెనర్‌గా కొనసాగిస్తేనే అతని ఆటతీరు మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.







# భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా..?

ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు.గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది.పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం "మ్యాచ్‌ను ఆపకూడదు" అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది.పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు, ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.



# హార్దిక్ పాండ్యాతో పోల్చడాన్ని ఖండించిన శివమ్ దూబే

ల్‌రౌండర్ శివమ్ దూబే తాను హార్దిక్ పాండ్యాతో తనను పోల్చుకోవడం సరికాదని చెప్పాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ తనకు అన్నయ్య లాంటివాడని, అతడి నుంచి నిరంతరం నేర్చుకుంటున్నానని తెలిపాడు. బుధవారం, సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈకి వ్యతిరేకంగా జరిగిన ఆసియా కప్ 2025 గ్రూప్ ఎ మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ తర్వాత దూబే మీడియాతో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ కేవలం నాలుగు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. దీంతో భారత జట్టు కేవలం 13.1 ఓవర్లలో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. భారత జట్టు ఇద్దరు మీడియం-పేస్ ఆల్‌రౌండర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంచింది. జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. మిగిలిన బౌలింగ్‌కు శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఉన్నారు. శివమ్ దూబే కేవలం రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దూబే మాట్లాడుతూ, "హార్దిక్ నుండి నేను నేర్చుకుంటూ ఉంటాను. అతను నాకు అన్నయ్య లాంటివాడు. ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో అతని అనుభవం చాలా ఎక్కువ. అతని నుండి నేను ఎంత నేర్చుకోగలిగితే అంత నేర్చుకోవాలని అనుకుంటున్నాను. నేను ఎప్పుడూ నన్ను అతనితో పోల్చుకోవాలనుకోలేదు" అని చెప్పాడు. దూబే, హార్దిక్ ఇద్దరూ పేస్-బౌలింగ్ ఆల్‌రౌండర్లు. అయితే, భారత జట్టు వారిని వేర్వేరు పాత్రల కోసం ఉపయోగిస్తోంది. ఇద్దరూ 2024లో టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఉన్నారు. హార్దిక్ టీమిండియా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో ఒక ముఖ్య ఆటగాడిగా స్థిరపడ్డాడు. కానీ, దూబే ఇంకా తనకి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దూబే ఏడు మ్యాచ్‌లలో బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు తీశాడు. గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి గుర్తు చేసుకుంటూ దూబే.. "కెప్టెన్, కోచ్ నాకు బౌలింగ్ చేస్తానని ముందే చెప్పారు. మాకు నీపై నమ్మకం ఉందని వారు అన్నారు. నా బౌలింగ్ కోచ్ నాకు చాలా విషయాల్లో సహాయం చేశారు. అవకాశం వచ్చినప్పుడు బౌలింగ్ చేసేందుకు నేను రెడీ అవుతున్నాను. ఈ రోజు నా ప్రదర్శన దాని రిజల్ట్" అని అన్నాడు. మోర్కెల్‌తో తన సంభాషణల గురించి దూబే చెబుతూ.. "ఇంగ్లాండ్ సిరీస్‌లో, అతను నాకు కొన్ని ముఖ్యమైన చిట్కాలను అందించాడు. అతను క్రీజ్‌ను ఉపయోగించుకుని, స్టంప్స్‌కు దూరంగా బౌలింగ్ చేయమని చెప్పాడు. అతను నా స్లో బంతులను మెరుగుపరుచుకోవడానికి సలహా ఇచ్చాడు. నేను చాలా కాలం నుండి దానిపై వర్క్ చేస్తున్నాను. అతను నా రన్-అప్‌ను కూడా అడ్జస్ట్ చేయడానికి సహాయం చేశాడు. ఈ మార్పుల వల్ల నేను బాగా బౌలింగ్ చేయగలుగుతున్నాను." అంటూ చెప్పుకొచ్చాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ తెలివిగా దూబేకు బౌలింగ్ అవకాశం ఇచ్చాడు. ఇది రాబోయే కఠినమైన మ్యాచ్‌లకు సిద్ధం కావడానికి భారత్‌కు సహాయపడింది. దూబే ప్రదర్శన జట్టు మేనేజ్‌మెంట్‌కు బౌలింగ్ కాంబినేషన్‌లో మరింత సౌలభ్యం ఇచ్చింది. ఆదివారం (సెప్టెంబర్ 14)న భారత జట్టు తన దాయాది పాకిస్తాన్‌తో దుబాయ్‌లో తలపడనుంది. ఈ హై-ఓక్టేన్ మ్యాచ్‌లో కూడా దూబే తన ఫామ్‌ను కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అంపైర్లంతా మగువలే!



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి మహిళలతో కూడిన పూర్తి స్థాయి అంపైర్ ప్యానెల్, మ్యాచ్ అఫిషియన్స్ జాబితాను ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరిగే ఈ టోర్నీలో షాండర్ ఫ్రిట్జ్, ట్రూడీ ఆండర్సన్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు.ఎంతో అనుభవం కలిగిన క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌లు 14 మంది సభ్యులతో కూడిన అంపైర్స్ ప్యానెల్‌లో ఉన్నారు. గత రెండు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లు, 2022లో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పూర్తిగా మహిళా అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికి 13 ఏళ్ల మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో మాత్రం ఇదే తొలిసారి. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రశంసించాడు. ఈ నిర్ణయం మహిళల క్రికెట్‌ను మరింత ప్రోత్సహిస్తుందని, మరింత మంది మహిళలు ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంటారని చెప్పారు. 'మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఓ సంచన నిర్ణయం. ఇది మహిళల క్రికెట్ మరింత అభివృద్ధి చెందేలా చేస్తుంది. పూర్తిగా మహిళా మ్యాచ్ అధికారుల ప్యానెల్‌ను ప్రకటించడం ఓ రికార్డ్ మాత్రమే కాదు. క్రికెట్‌లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఐసీసీ చేస్తున్న కృషికి ప్రతిబింబం ఇది.'అని జై షా తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే 8 జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంక మధ్య సెప్టెంబర్ 30న గౌహతి వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. అంపైర్లు: లారెన్ ఏజెన్‌బాగ్, కాండస్ లా బోర్డ్, కిమ్ కాటన్, సారా దంబనేవానా, షాతిరా జాకిర్ జెసీ, కెర్రిన్ క్లాస్టే, జననీ ఎన్, నిమలి పెరీరా, క్లైర్ పోలోసాక్, వ్రిందా రాఠీ, స్యూ రెడ్‌ఫెర్న్, ఎలోయిస్ షెరిడాన్, గాయత్రి వేణుగోపాలన్, జాక్వెలిన్ విలియమ్స్ మ్యాచ్ రిఫరీలు: ట్రూడీ ఆండర్సన్, షాంద్రే ఫ్రిట్జ్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






# 'తెలుసు కదా' టీజర్..

## తన మార్క్ డైలాగులతో అదరగొట్టిన సిద్దు!

యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న కొత్త చిత్రం 'తెలుసు కదా'. అక్టోబర్‌లో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తాజాగా సినిమా టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఈ టీజర్‌లో సిద్దు మరోసారి తనదైన శైలి డైలాగ్ డెలివరీతో, ఎనర్జీతో ఆకట్టుకున్నారు.టీజర్ విడుదల చేయడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండటం విశేషం.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో సిద్దు సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీనిధి శెట్టి, మరో ప్రముఖ నటి రాశి ఖన్నా కథానాయికలుగా కనిపించనున్నారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ఎవరో వచ్చి నా స్థానం లాక్కుంటారని భయపడ్డా : సమంత

ఒకప్పుడు వరుస సినిమాలు, బ్లాక్‌బస్టర్ హిట్లు, టాప్ జాబితాలో స్థానం... వీటినే విజయానికి కొలమానంగా భావించానని అగ్ర కథానాయిక సమంత అన్నారు. తన స్థానాన్ని ఇంకెవరైనా భర్తీ చేస్తారేమోనన్న భయంతో, తన ఆత్మగౌరవాన్ని పూర్తిగా నంబర్లతోనే ముడిపెట్టి చూశానని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్మాతగా 'మా బంగారు తల్లి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్, వ్యక్తిగత ఆలోచనలపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.గతంలో తన ఆలోచనా విధానం గురించి వివరిస్తూ, "గ్యాప్ లేకుండా సినిమాలు చేయడమే సక్సెస్ అని బలంగా నమ్మేదాన్ని. ఏడాదికి ఐదు సినిమాలు విడుదలైన రోజులు కూడా ఉన్నాయి. దాన్నే పెద్ద విజయంగా భావించి అపోహ పడ్డాను. ఎప్పుడూ టాప్ 10 నటీనటుల జాబితాలో ఉండాలని, భారీ బ్లాక్‌బస్టర్లు అందుకోవాలని లెక్కలు వేసుకునేదాన్ని" అని సమంత గుర్తుచేసుకున్నారు.అయితే, ఇప్పుడు తన ఆలోచనల్లో పూర్తి మార్పు వచ్చిందని సమంత స్పష్టం చేశారు. "గత రెండేళ్లుగా నేను సినిమాలు చేయలేదు. టాప్ 10 జాబితాలో కూడా లేను. నా దగ్గర రూ. 1,000 కోట్ల సినిమాలు లేకపోయినా, ఉన్నంతలో చాలా సంతోషంగా జీవిస్తున్నాను. ఒకప్పుడు నా స్థానాన్ని ఎవరైనా భర్తీ చేస్తారేమోనని నిరంతరం భయపడేదాన్ని. నా ఆత్మగౌరవం మొత్తం ఆ నంబర్ల మీదే ఆధారపడి ఉందని అనుకునేదాన్ని. కానీ ఇప్పుడు ఆ ఆలోచనా ధోరణి నుంచి పూర్తిగా బయటకు వచ్చేశాను" అని ఆమె తెలిపారు.ప్రస్తుతం నటనకు కొంత విరామం ఇచ్చిన సమంత, నిర్మాతగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. త్వరలోనే ఆమె నిర్మించిన 'మా బంగారు తల్లి' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు



# పేరు మార్చుకున్న లిటిల్ హార్ట్స్ బ్యూటీ..



గాయనిగా కెరియర్ మొదలుపెట్టి అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా మారిన శివాని నాగారం గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' సినిమాతోనే వెలుగులోకి వచ్చిన ఈమె ఈ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ భారీగా పెరిగిపోయారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఒక్క సినిమా విజయం సాధించడంతో ఈమె పేరు మార్చుకున్నట్లు సమాచారం. మరి శివాని నాగారం పెట్టుకున్న కొత్త పేరు ఏంటి ? ఎందుకు తన పేరును మార్చుకుంది? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. సాధారణంగా ఏ రంగంలో అయినా సరే వ్యక్తులు అదృష్టం కోసం తమ పేర్లను మార్చుకోవడం లేదా తమ పేరులోని అక్షరాలను మార్చుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే లిటిల్ హార్ట్స్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శివాని కూడా తన పేరును మార్చుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. దీంతో ఈ విషయం కాస్త ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్ గా మారిపోయింది. అసలు విషయంలోకి వెళ్తే.. సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మ.. లిటిల్ హార్ట్స్ తో సంచలన విజయం అందుకుంది. కేవలం రూ.2కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ.20 కోట్లకు పైగా వసూలు చేసింది. థియేటర్లలోకి వచ్చి వారం కూడా కాలేదు అప్పుడే సంచలనం సృష్టిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మౌళి సరసన హీరోయిన్ గా శివానీ కాత్యాయని ఆకుల పాత్ర పోషించి.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో అందర్నీ అలరించడమే కాకుండా ఈమె పోషించిన ఈ పాత్ర కూడా ఈమెకు మంచి పేరు తీసుకు వచ్చింది. పైగా ఈ సినిమాలో ఈమె పేరు మీద ఉన్న రెండు పాటలు కూడా భారీ ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్నాయి. దీంతో ఈ పాత్ర ఈమె పై శాశ్వత ముద్ర వేసిందని చెప్పవచ్చు. అందుకే కాత్యాయని పాత్రకు వచ్చిన స్పందనను చూసి శివాని తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన ఇంస్టాగ్రామ్ హ్యాండిల్ ను శివాని నుండి కాత్యాయని ఆకులగా మార్చుకుంది. ప్రస్తుతం ఈ పేరు తనకు ఇష్టమైన పేరుగా మారిపోయింది అని..ఈ పాత్ర పై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపింది. ఇలా అభిమానుల ఆదరణను చూసి తన పేరును మార్చుకోవడంతో అభిమానులు కూడా ఈమె నిర్ణయం పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి అయితే శివాని ఇప్పుడు తన పేరును మార్చుకొని కాత్యాయని ఆకుల గా మారిపోయింది మొత్తానికైతే ఒక్క సినిమా విజయంతో ఆ సినిమాలోని పాత్రని ఇప్పుడు తన పేరుగా మార్చుకున్న ఈమెకు మునుముందు ఎలాంటి అవకాశాలు లభిస్తాయో చూడాలి.

# తెరపై అద్భుతాలు చేసే 'మిరాయ్'



ఈ మధ్య కాలంలో ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించడమనేది ఒక ప్రధానమైన టాస్క్ గా మారింది. థియేటర్స్ కి ఆడియన్స్ రావాలంటే .. రావాలని వాళ్లకి అనిపించాలంటే, ఆ సినిమాలో కొత్తగా ఏదో విషయం ఉండాలి. ఈ సినిమాను థియేటర్ లో చూస్తేనే బాగుంటుందనే నమ్మకం కలగాలి. అద్భుతమైన విజువల్స్ తెరపై పండుగ చేస్తాయని అనిపించాలి. అప్పుడే థియేటర్స్ కి జనాలు వస్తున్నారు. అలాంటి ఒక బలమైన నమ్మకాన్ని కలిగించిన సినిమాగా 'మిరాయ్' కనిపిస్తోంది. 'మిరాయ్' .. అర్థమేదైనా సౌండింగ్ తో ఈ టైటిల్ కనెక్ట్ అయింది. పోస్టర్లు .. ట్రైలర్ మరింత బజ్ ను క్రియేట్ చేస్తూ వెళ్లాయి. 'హనుమాన్' సినిమాతో తేజ సజ్జ సంపాదించుకున్న క్రేజ్ .. విశ్వప్రసాద్ వంటి నిర్మాత ఈ సినిమాను నిర్మించడం .. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రిలీజ్ చేస్తుండటం .. సోషియో ఫాంటసీని టచ్ చేయడం .. విజువల్స్ పరంగా అద్భుతాలు చేయనుండటం .. ఈ సినిమాపై అంచనాలు పెంచుతూ వెళ్లాయి. ఇక మంచు మనోజ్ విలనిజం అదనపు బలంగా మారనుంది. రేపే ఈ సినిమా థియటర్లలో దిగనుంది. ఈ కథపై నిర్మాత విశ్వప్రసాద్ బలమైన నమ్మకంతో ఉన్నారు. ఎందుకంటే క్రితం ఏడాది తాను నిర్మించిన మూడు సినిమాలు భారీ నష్టాలను తెచ్చిపెట్టాయని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయినా ఆయన వెనకడుగు వేయకుండా చేసిన సాహసం ఇది. ఆయన లాంటి ఒక నిర్మాత ఇండస్ట్రీకి చాలా అవసరమనే అభిప్రాయాలు వినిపించాయి. మరి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ సినిమా, ఆయనను నష్టాల భారీ నుంచి బయటపడేస్తుందేమో చూడాలి.

# చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ... ఉబ్బితబ్బిబ్బవుతున్న పొలాకి విజయ్

మెగాస్టార్ చిరంజీవి స్టెప్పులకు దర్శకత్వం వహించడం ప్రతీ డ్యాన్స్ మాస్టర్‌కు ఒక చిరకాల స్వప్నం. అలాంటి అరుదైన గౌరవాన్ని యువ కొరియోగ్రాఫర్ పొలాకి విజయ్ దక్కించుకున్నారు. ఆయన తన ఆరాధ్య నటుడైన చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పటి నుంచి తాను ఎవరినైతే చూసి స్ఫూర్తి పొందానో, అలాంటి వ్యక్తికే డ్యాన్స్ కంపోజ్ చేయడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానని సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు.ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' అనే చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నయనతార కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం ఓ కీలకమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు నృత్యరీతులు సమకూర్చే బాధ్యతను పొలాకి విజయ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా విజయ్ తన ఎక్స్ ఖాతాలో ఓ భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు."చిన్నప్పటి కల ఇది. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో, ఎవరి స్టెప్పులతో డ్యాన్స్‌పై ఇష్టం పెంచుకున్నానో, ఎవరిని చూసి ఇండస్ట్రీకి రావాలని బలంగా అనుకున్నానో, అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన మెగాస్టార్ చిరంజీవి గారికి కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన పెద్ద బహుమతి. 2025 నా జీవితంలో మరిచిపోలేని సంవత్సరం అవుతుంది," అని విజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన చిరకాల స్వప్నం నెరవేరడానికి కారణమైన దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నిర్మాతలు సుస్మిత, సాహు గార్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# భారీ రేటుకి 'అఖండ 2' ఓటీటీ రైట్స్

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రాబోతున్న 'అఖండ 2' చిత్రం విడుదల కాకముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమా డిజిటల్ ప్రసార హక్కులను ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కైవసం చేసుకున్నట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ డీల్ విలువ రూ. 80 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం. బాలకృష్ణ కెరీర్‌లోనే ఒక సినిమాకు ఓటీటీ రూపంలో ఇంత భారీ మొత్తం రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.గతంలో వచ్చిన 'అఖండ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఆ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న 'అఖండ 2'పై ప్రేక్షకులు, వ్యాపార వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకునే నెట్‌ఫ్లిక్స్ ఇంత పెద్ద మొత్తానికి హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ డీల్ విషయం ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.మరోవైపు, ఈ చిత్రాన్ని ముందుగా దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే, అదే రోజున పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఓజీ' కూడా విడుదల కానుండటంతో, బాక్సాఫీస్ వద్ద పోటీని నివారించేందుకు 'అఖండ 2' విడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.'సింహా', 'లెజెండ్', 'అఖండ' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత బాలయ్య-బోయపాటి కలయికలో వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ అచంట, గోపీచంద్ అచంట నిర్మిస్తున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నందమూరి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్, సంయుక్తా మీనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది. ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

